# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం : ఎస్సై కిరణ్ పాల్




**నిజామాబాద్ జిల్లా జనవరి 11(డీడీ9 వార్త) :** సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో యువత ముందుండాలని ముప్కాల్ ఎస్సై కె.కిరణ్ పాల్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో సంతోష్ ఫౌండేషన్, పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో యువకులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతో.. డ్రగ్స్ వల్ల యువత తమ ఉజ్వల భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారని, డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. అనంతరం సంతోష్ ఫౌండేషన్ అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ.. సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టేందుకు యువత నడుం బిగించాలని తెలిపారు. డ్రగ్స్ వినియోగం వల్ల విలువైన జీవితాలు అంధకారమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని, వాటి వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై గంగారాం, పోలీస్ సిబ్బంది బ్రహ్మ, సాయి, గ్రామస్థులు శ్రావణ్, నర్సయ్య, రాకేష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

# రక్తదానంతో ప్రాణదాతలు కావాలి : వైద్యాధికారి రాజ్ కుమార్

**- సాలూరలో 'జీవన దాన మహా కుంభ్' రక్తదాన శిబిరం**



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 11(డీడీ9 వార్త) :** ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని దానం చేయడం ద్వారా ఒకరి ఆయుష్షును నిలబెట్టవచ్చని సాలూర మండల వైద్యాధికారి డాక్టర్ రాజ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో జగద్గురు శ్రీమద్ రామానందాచార్య నరేంద్రాచార్యజీ సంస్థాన్ (దక్షిణపీఠ్ నాణీజ్ధామ్, మహారాష్ట్ర) ఆధ్వర్యంలో జీవన దాన మహా కుంభ్ సంకల్పంతో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సహకారంతో జరిగిన ఈ శిబిరానికి యువత, సంస్థాన్ ప్రతినిధులు భారీ సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. మానవ జీవితంలో దానం యొక్క ప్రాముఖ్యత అనూహ్యమైనదని, రక్తదానం చేయడం వల్ల సామాజిక బాధ్యతను నెరవేర్చినట్లవుతుందని తెలిపారు. రక్తం ఇచ్చిన వారికి ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ తరపున ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమం అనంతరం సంస్థాన్ ప్రతినిధులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొక్కం లావణ్య రవి, ఉపసర్పంచ్ బుయ్యన్ సురేష్ పటేల్, కాంగ్రెస్ నాయకులు శంకర్, సంస్థాన్ జిల్లా అధ్యక్షులు సాయినాథ్, సంత్ సంగ్ అధ్యక్షురాలు గీత, మహిళా విభాగం అధ్యక్షురాలు సుస్మిత బుచ్చులవార్, ప్రతినిధులు విట్టల్, తక్కిల్లా శ్రీను, మంచల్వార్ , పోతుగంటి శ్రీను, విజయ్ కుమారు, శివకాంత్ పాల్గొన్నారు.

# కామ్రేడ్ శావులం సాయన్న ఆశయ సాధనే మన లక్ష్యం




**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 11(డీడీ9 వార్త) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించిన అమరవీరుడు కామ్రేడ్ శావులం సాయన్న ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ పోరాడాలని సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ పిలుపునిచ్చారు. ఆదివారం బోధన్ పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద ప్రజా పంథ పార్టీ ఆధ్వర్యంలో సాయన్న 30వ వర్థంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. 1996 జనవరి 10 రాత్రి మంగళ్‌పాడులోని స్వగృహం నుంచి సాయన్నను ఆనాటి పీపుల్స్ వార్ ముఠా కిడ్నాప్ చేసి, చిత్రహింసలకు గురిచేసి అతి కిరాతకంగా హత్య చేశారని గుర్తు చేశారు. పోలీస్ ఇన్ ఫార్మర్ అనే నెపంతో తప్పుడు ఆరోపణలు చేసి ప్రజా నాయకుడిని పొట్టనబెటు ట్టుకున్నారని, ఆ ఆరోపణలను నేటికీ నిరూపించలేకపోయారని విమర్శించారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అంచలంచెలుగా ఎదిగిన సాయన్న.. రైతు కూలీల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. మల్లెపాడు భూముల పోరాటం, నిజాంసాగర్ నీటి సాధన, ఎన్‌ఎస్‌ఎఫ్ భూములను ప్లాంటేషన్ కార్మికులకు ఇప్పించే ఉద్యమాల్లో ఆయన క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు. నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గళమెత్తడమే మనం సాయన్నకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇర్షాద్, నాగన్న, శంకర్, పోశెట్టి, మైబూబ్, షకీల్, సాయిలు, అశోక్, గంగాధర్, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అణిచివేతపై పోరాడాలి : పీఓడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.గోదావరి




**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 11(డీడీ9 వార్త) :** ఆధునిక కాలంలో మానవుడు అంతరిక్ష ప్రయోగాలు చేస్తున్నా, సమాజంలో నేటికీ స్త్రీ, పురుష వివక్ష కొనసాగడం అమానుషమని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.గోదావరి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం బోధన్ పట్టణం రాకాసిపేట్‌లోని క్రిసెంట్ పాఠశాలలో పీఓడబ్ల్యూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి మాట్లాడుతూ.. ఆటలు కేవలం వినోదం కోసమే కాకుండా శారీరక, మానసిక దృఢత్వాన్ని ఇస్తాయన్నారు. దేశంలో పాలకుల పురుషాధిక్య భావజాలం వల్ల మహిళలపై లైంగిక దాడులు, హత్యలు పెచ్చుమీరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సనాతన ధర్మాల పేరుతో మహిళలను రెండో శ్రేణి పౌరులుగా చూస్తూ అణిచివేస్తున్నారని మండిపడ్డారు. అత్యాచారాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులు కూడా మద్దతునిచ్చే పరిస్థితులు దుర్మార్గమని, దీనికి వ్యతిరేకంగా మహిళా లోకం ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళల కోసం నిర్వహించిన కుర్చీలాట, బీడీలు చుట్టడం, ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ పట్టణ అధ్యక్షు రాలు బి. నాగమణి, జిల్లా నాయకురాలు బీపాషా బేగం, గీత మరియు పట్టణ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్డేరా ఓబన్న 129 వ జయంతి వేడుకలు




**ఆదిలాబాద్ జిల్లా: నేరడిగొండ జనవరి 11 ( డిడి9 వార్త న్యూస్)**
వడియారాజుల సేవ సమితి ఆధ్వర్యంలో నేరడిగొండ మండల కేంద్రంలో మొదటి తరం స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న గారి 219వ జయంతి వేడుకలు ఘనంగానిర్వహించడం జరిగింది. వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు వారి ఆశయ సాధనకు ముందుకు వెళ్లే దిశగా పని చేస్తామని వారి మార్గదర్శకలతో నడుస్తామని అన్నారు వడియారాజుల సంఘ అధ్యక్షులు బొంతుకుల శ్రీను వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం జెండను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు బోదాస్ శంకర్, సభ్యులు కుంచపు గోవింద్, పల్లపు సిన్నయ్య, గోగుల రాజశేఖర్, బోదాస్ నాంపల్లి, బోదాస్ చిన్న నర్సింలు, శివరాత్రి నర్సింలు, సెల్ల నర్సయ్య, బోదాస్ నరేష్, శివరాత్రి పోశెట్టి, శివరాత్రి సురేష్, శివరాత్రి లింగయ్య, సెల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ ఉప సర్పచ్ లకు సన్మాన కార్యక్రమం



**ఆదిలాబాద్ జిల్లా:ఇచ్చోడ జనవరి 11 (డిడి9 వార్త న్యూస్)**
నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచు మరియు ఉపసర్పంచులకు ఆత్మీయసమ్మేళన సన్మాన కార్యక్రమానికి 90 శాతం మంది హాజరయ్యారు వక్తగా జి ఆర్ శ్రీనివాస్ ఏపీవో బజార్హత్నూర్ గ్రామపంచాయతీ చట్టంమరియు ఈజీఎస్ నిధులు గురించి పంచాయతీ సర్పంచులకు విధులు నిధుల గురించి అవగాహనకల్పించారు మరియు వారికి సందేహ నివృత్తిచేశారు. జనహిత వేదిక అధ్యక్షులు కిన్నర్ల మనోహర్‌రెడ్డి నూతన సర్పంచ్ ఉపసర్పంచులకుగ్రామాలను అభివృద్ధి చేయుటకు తీసుకొనవలసినచర్యల గురించి తెలియజేస్తూ వారిని ఉత్సాహపరిచారు ఆ తర్వాత హాజరైన సర్పంచ్‌ఉపసర్పంచులను జనహిత వేదిక ఆధ్వర్యంలోఘనంగా సన్మానించారు ఇట్టి కార్యక్రమములో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ నారాయణ్ మహారాజ్ అందరికీ ఆశీస్సులను అందించారు. ఈకార్యక్రమానికి మాజీ సర్పంచ్ శ్రీ కిషన్ చౌహన్డిప్యూట్, అధ్యక్షులు కిన్నెర్ల మనోహర్‌రెడ్డి, కార్యదర్శి పోటుకూరి రమేష్, వైస్‌ప్రెసిడెంట్ బొడ్డు భోజన్న , చీఫ్ అడ్వైజర్ జీవన్‌రెడ్డి , ఎస్ బాలాజీ సేటు , బి గుండయ్య, ఎన్ రమణయ్య ,కే జ్ఞానోబా ,జ్ఞానోబ సెట్ ,జైంట్ సెక్రెటరీ ఇస్తారి , రిటైర్డ్‌టీచర్ హెమన్ రావు , హెల్త్ డిపార్ట్మెంట్ ఎస్‌బ్రహ్మానంద రెడ్డి , సామాజిక కార్యకర్తజి.నరసయ్య హాజరయ్యారు.

# సేవా దృక్పథంతోనే ఆరోగ్య సమాజం




**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 11(డీడీ9 వార్త) :** ఆరోగ్య జ్యోతి చారిటబుల్ ట్రస్ట్, వాకర్స్ అసోసియేషన్ బోధన్ ఆధ్వర్యంలో ఆదివారం బోధన్ పట్టణంలోని ఆర్.టి.సి కాలని జ్యోతి నిలయంలో ఉచిత షుగర్ టెస్ట్ క్యాంప్ నిర్వహించారు. స్థానిక కాలనీ వాసుల సహకారంతో జరిగిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. ఐవీపాత్ డయాగ్నోస్టిక్ సెంటర్ సాంకేతిక సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో వందలాది మందికి ఫాస్టింగ్, పోస్ట్-లంచ్ రక్త పరీక్షలు చేసి ఉచితంగా నివేదికలు అందజేశారు. పరీక్షలకు వచ్చిన వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు అల్పాహారాన్ని ఏర్పాటు చేయడం వారి సేవా నిరతికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సామాన్యులకు వైద్య పరీక్షలు అందుబాటులో ఉంచేందుకే ఇటువంటి శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం పట్ల బాధ్యతతో సేవా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ సత్యం, నరేందర్, నవీన్, బుజ్జి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# మౌలాలి తండాలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ

రెంజల్ మండలంలోని మౌలాలి తండాలో ఉపాధి హామీ పథకం పనులపై ఆదివారం సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో గతంలో తండాలో చేపట్టిన అభివృద్ధి పనులు, కూలీలకు చెల్లించిన వేతనాలు, వెచ్చించిన నిధుల వివరాలను సామాజిక తనిఖీ అధికారులు చదివి వినిపించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు పనుల నాణ్యత, రికార్డుల నిర్వహణ, నిధుల మంజూరుపై అధికారులను పలు ప్రశ్నలు అడిగారు. దీనిపై అధికారులు స్పందిస్తూ.. ప్రతి పైసా లెక్క పక్కాగా ఉందని, నిబంధనల ప్రకారమే పనులు జరుగుతున్నాయని సమాధానమిచ్చారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిధులు ప్రతి రూపాయి పారదర్శకంగా గ్రామ అభివృద్ధికి వెచ్చించాలని అధికారులకు సూచించారు. గ్రామ పురోభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ, సామాజిక తనిఖీ బృందం సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు మరియు తండా ప్రజలు పాల్గొన్నారు.

## బ్రిటిష్ పాలకుల గుండెల్లో నిదురించిన యోధుడు వడ్డే ఓబన్న : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాద్ జిల్లా జనవరి 11(డీడీ9 వార్త) :**
స్వాతంత్ర్య పోరాట యోధుడు వడ్డే ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ.. రేనాడు ప్రాంతంలో జన్మించిన ఓబన్న, ఆంగ్లేయుల అరాచకాలను ఎదిరించిన వీరుడని కొనియాడారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన పోరులో సైన్యాధ్యక్షుడిగా ఓబన్న కీలక పాత్ర పోషించారని, తన పోరాట పటిమతో బ్రిటిష్ పాలకులను వణికించారని గుర్తు చేశారు. అణగారిన వర్గాల నుంచి వచ్చి దేశ విముక్తి కోసం పోరాడిన ఇటువంటి యోధుల చరిత్రను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య, ఆర్టీఏ సభ్యుడు నరేందర్ గౌడ్, వివిధ సంఘాల ప్రతినిధులు దండి వెంకట్, నరాల సుధాకర్, వెంకటేష్, రాము, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యంపై అవగాహన అవసరం : ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ జిల్లా జనవరి 11(డీడీ9 వార్త) :**
ప్రస్తుత సమాజంలో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ రూపొందించిన 2026 నూతన సంవత్సర డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒత్తిడితో కూడిన నేటి జీవనశైలిలో మానసిక నిపుణుల సేవలు ఎంతో కీలకమని కొనియాడారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఈ డైరీలో అసోసియేషన్ చేపట్టిన సేవా కార్యక్రమాలు, మానసిక ఆరోగ్యంపై నిర్వహించే సదస్సులు, వెబినార్ల వివరాలు పొందుపరిచినట్లు తెలిపారు. ప్రజలకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా టీపీఏ పనిచేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వంగ శ్రీహరి, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వడియాల ప్రవీణ్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ రవీందర్, ట్రెజరర్ నరేందర్, వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు, జాయింట్ సెక్రటరీ సాయి కుమార్, ఈసీ మెంబర్ రాజేశ్వర్, మోహన్ రావు, విద్యా సాగర్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కోడిపందాలు, పేకాట ఆడితే కఠిన చర్యలు

- అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం
- సరిహద్దుల్లో పటిష్ట నిఘా: సీపీ సాయి చైతన్య



**నిజామాబాద్ జిల్లా జనవరి 11(డీడీ9 వార్త) :**
జిల్లాలో కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలో చట్ట వ్యతిరేక పనులకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించామని సీపీ వివరించారు. మహారాష్ట్ర - నిజామాబాద్ సరిహద్దుల్లో ఉన్న పోలీస్ స్టేషన్ల పరిధిలో తనిఖీలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. అనుమానిత ప్రాంతాల్లో గస్తీని పెంచడంతో పాటు, నిరంతర వాహన తనిఖీలు చేపట్టాలని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి, కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో గానీ లేదా డయల్ 100కు గానీ ఫిర్యాదు చేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని సీపీ సాయి చైతన్య వెల్లడించారు.

# ప్రజా చైతన్యానికి ఆరెట్టి సాహిత్యం స్ఫూర్తిదాయకం

- 14వ వర్ధంతి వేడుకల్లో నివాళులర్పించిన ప్రజానాట్యమండలి

**నిజామాబాద్ జిల్లా జనవరి 11(డీడీ9 వార్త) :**
శ్రమజీవుల సాహితీ వేత్త, సాంస్కృతిక బహుముఖ ప్రజ్ఞాశాలి ఆరెట్టి నారాయణ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు సిర్ప లింగం పిలుపునిచ్చారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవనంలో ఆరెట్టి నారాయణ 14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిర్ప లింగం మాట్లాడుతూ.. ఆరెట్టి నారాయణ నిరంతరం ప్రజల కోసం సాహిత్య, సాంస్కృతిక రూపాల్లో పోరాడారని గుర్తు చేశారు. సమాజంలో వేళ్లూనుకున్న జోగిని వ్యవస్థకు వ్యతిరేకంగా సినిమా, గుట్కా మహమ్మారిపై నాటికలు రూపొందించి ప్రజా చైతన్యం కల్పించారని కొనియాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న



సమస్యలను కళారూపాల్లో ప్రదర్శించి, సామాన్యులకు సైతం అర్థమయ్యేలా చేయడంలో ఆయన దిట్ట అని పేర్కొన్నారు. భవిష్యత్తులో జిల్లావ్యాప్తంగా సాహితీ రంగాన్ని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి అష్ట గంగాధర్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎం. నర్సా రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సతీష్, రాధాకృష్ణ, చంద్రశేఖర్, సీఐటీయూ గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట రాములు, ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, ఆరెట్టి సతీమణి సువర్ణ, కుటుంబ సభ్యులు, కటారి రాములు, మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు గంగులు, పెన్షనర్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ ఈ.వి. లక్ష్మీనారాయణ, కోయేటి నరసింహులు, అనసూయ, నల్వాల నరసయ్య పాల్గొని ఆరెట్టి గారి సేవలను స్మరించుకున్నారు.

# నిజామాబాద్ నగర ప్రగతికి రూ.60 కోట్లు

- ప్రతి డివిజన్‌కు కోటి రూపాయల నిధులు
- నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- షబ్బీర్ అలీ, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడి

**నిజామాబాద్ జిల్లా జనవరి 11(డీడీ9 వార్త) :**
నిజామాబాద్ నగర రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం రూ.60 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టిందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఆదివారం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో మౌలిక వసతుల కల్పన కోసం ఒక్కో డివిజన్‌కు రూ.కోటి చొప్పు న కేటాయించినట్లు షబ్బీర్ అలీ వివరించారు. ఈ నిధులతో అంతర్గత రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గత



ప్రభుత్వ పాలనలో మాటలకే పరిమితమైన అభివృద్ధిని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేతల్లో చూపిస్తోందని విమర్శించారు. విద్యుత్ సమస్య పరిష్కారానికి రూ.6 కోట్లతో కొత్త సబ్ స్టేషన్ నిర్మిస్తున్నామని తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి 'మోడల్ సిటీ'గా మారుస్తామన్నారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని, తమ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలనకు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యకర్తలు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్?పాల్? సూర్యనారాయణ గుప్తా, నుడా ఛైర్మన్ కేశ వేణు, జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలో నెగ్గిన వారికి నగదు రూపేణబహుమతుల అందజేత.

ముగ్గుల పోటీలో నెగ్గిన వారికి నగదు రూపేణబహుమతుల అందజేత.




**బజార్ హత్నూర్, జనవరి 11(డిడి9వార్త న్యూస్):-**
సంక్రాంతి,వివేకానంద జయంతినిపురస్కరించుకొని ఆదివారం రోజు బజార్హత్నూర్లో చట్లనందకుమార్ (ఎన్ఆర్ఐ)సహకారంతోముగ్గులపోటీలునిర్వహించారు.పోటీలో మందిమహిళలుపాల్గొనినైపుణ్యమునుప్రదర్శించారు.మూడుబహుమతులుప్రథమ,ద్వితీయ,తృతీయలనిముఖ్యఅతిథులుగాపాల్గొన్న బజార్హత్నూర్సర్పంచ్సాయన్న,ఎవిజేతలకునగదునుఅందించారు. ప్రథమబహుమతిపుణ్యరతరూపాయలు2500లు,రెండవబహుమ






తికుంబాజీవైష్ణవిరూపాయలు2000,తృతీయ బహుమతి బి.మనిషారూపాయలు 1500 గెల్చుకున్నారు. మిగితా 82 ఇచ్చారు. ఈకార్యక్రమములోగ్రామప్రముఖులు మేకల మల్లన్న,చట్లవినీల్, చట్లవిలాస్,కొత్తశంకర్,డుబ్బుల శేఖర్,వొర్ని వెంకటరమణ, ప్రశాంత్ దేష్పాండే,కర్వల గంగయ్య,సూది వినాయక్ ,శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆచార్య బృందం పాల్గొనగా,ముగ్గుల న్యాయ నిర్నెతలుగా వివేకానంద పాఠశాలవారు వ్యవహారించారు.

# తెలంగాణలో మూడ్రోజులు జాగ్రత్త, చలి మరింత తీవ్రం

**బజార్ హత్నూర్, జనవరి 11(డిడి9వార్త న్యూస్):-**
తెలంగాణపై చలి పంజా రోజు రోజుకు తీవ్రమవుతుంది. ఈదర గాలులతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు.రాత్రి నుంచి ఉదయం వరకు చలి వణికిస్తుంటే, ఉదయం 8 గంటల నుంచి 11 గంటల మధ్య, సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల మధ్య శీతల గాలులు పంజా విసురుతున్నాయి. శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణవైపు తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి దిగువస్థాయి గాలులు వీస్తుండటంతో రానున్న 3 రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, 11 నుంచి 15 మధ్య ఉష్ణోగ్రతలు ఉంటాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.మరో వైపు బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వల్ల తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. గత కొన్నిరోజులుగా రాత్రివేళల్లో చలి తీవ్రత అంతకంతకూ పెరుగుతోంది. మధ్యాహ్న సమయంలోనూ ప్రజలు బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. ముఖ్యంగా శనివారం పట్టపగలే చలి గజగజ వణికించింది. ఈ చలికి తోడు పొద్దున పూట మంచు దట్టంగా అలుముకుంటోంది. 9, 10 గంటలు దాటుతున్నా మంచు తెర వీడటం లేదు. రోజంతా చలి తీవ్రత ఉంటుండటంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.భారత వాతావరణ శాఖ (×వీణ) ప్రకారం, ఆదివారం ఆదిలాబాద్‌లో అత్యల్ప ఉష్ణోగ్రత 7.7 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. సంగారెడ్డి జిల్లాలోని కోహిర్‌లో కనిష్ట ఉష్ణోగ్రత 7.9 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. హైదరాబాద్ సమీపంలోని పటాన్‌చెరులో ఉష్ణోగ్రత 9.2 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది, హైదరాబాద్ శివార్లలోని రాజంద్ర నగర్ మరియు హయత్ నగర్‌లలో వరుసగా 10.5 మరియు 12.5 డిగ్రీల



సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్, మెదక్ మరియు పటాన్‌చెరులలో కనిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే గణనీయంగా తక్కువగా ఉంది. ఈ ప్రదేశాలలో కనిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే 3.1 నుండి 5 డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదైంది. హన్మకొండ, హైదరాబాద్, నల్గొండ, నిజామాబాద్, రామగుండం, రాజేంద్ర నగర్‌లలో సాధారణం కంటే 1.6 నుంచి 3 డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మొత్తం 12 జిల్లాల్లో 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి, ఎనిమిది జిల్లాల్లో 10.1 మరియు 11 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి మరియు మిగిలిన జిల్లాల్లో 11.1 మరియు 14 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# బ్రిటిష్ పాలకులకు సింహస్వప్నం వడ్డే ఓబన్న



బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరోచిత స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న అని మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్ కొనియాడారు. ఆదివారం ఎడపల్లి మండల పరిధిలోని కుర్నాపల్లి గ్రామంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య కాంక్షతో గెరిల్లా యుద్ధ తంత్రాలను అవలంబించి బ్రిటిష్ సైన్యాన్ని వణికించిన సైన్యాధికారి ఓబన్న అని అభివర్ణించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యంలో కీలక పాత్ర పోషించి, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన ఆయన చరిత్ర నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఓబన్న ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు, యువకులు మరియు వడ్డే సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీసీ స్టడీ సర్కిల్‌కు సొంత భవనం నిర్మించాలి



నిజామాబాద్ నగరంలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న బీసీ స్టడీ సర్కిల్‌కు సొంత భవనం నిర్మించాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోరారు. ఆదివారం నిజామాబాద్ నగరంలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను నాయకులు కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరాల సుధాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న బీసీ స్టడీ సర్కిల్ ఎంతోమంది పేద విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తోందన్నారు. ఎంతో ప్రతిభ కనబరుస్తున్న ఈ కేంద్రానికి సొంత భవనం లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో గంగస్థాన్‌లో కేటాయించిన స్థలంలో ఉన్న అడ్డంకులను తొలగించి, త్వరగా భవన నిర్మాణ పనులు ప్రారంభించాలని విన్నవించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్సా ఆంజనేయులు మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలో ప్రస్తుతం ఉన్న ఆరు బీసీ హాస్టళ్లు పెరిగిన విద్యార్థుల సంఖ్యకు సరిపోవడం లేదన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం నగరంలో బాలుర కోసం ఒకటి, బాలికల కోసం మరొకటి చొప్పున అదనంగా రెండు హాస్టళ్లను మంజూరు చేయాలని మహేష్ గౌడ్‌ను కోరారు. దీనిపై పీసీసీ అధ్యక్షుడు సానుకూలంగా స్పందిస్తూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొయ్యడ శంకర్, కరిపే రవీందర్, మడవేడి వినోద్ కుమార్, నల్లగంటి శ్రీలత, బగ్గలి అజయ్, గుత్ప ప్రసాద్, నల్లగంటి నరసయ్య పాల్గొన్నారు.

# గ్రామ వికాసంలో మాల సర్పంచులు కీలక పాత్ర పోషించాలి

- సామాజిక మార్పునకు సర్పంచులే వారధులు



**నిజామాబాద్ జిల్లా జనవరి 11(డీడీ9 వార్త) :** మాల సామాజికవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, గ్రామాల అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ఆకాంక్షించారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దేవిదాస్ ఆధ్వర్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామికి, ప్రభుత్వ సలహాదారు హోదాలో ఉన్న పి.సుదర్శన్ రెడ్డికి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా వివిధ గ్రామాల్లో సర్పంచులుగా విజయం సాధించిన సుమారు 60 మంది మాల సామాజికవర్గ ప్రజాప్రతినిధులను అతిథులు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. సర్పంచులు తమ గ్రామాల్లో నిరుపేదల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. గ్రామాలు స్వయం సమృద్ధి సాధించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. గ్రామ పంచాయతీల బలోపేతానికి సర్పంచులు వెన్నెముకగా నిలవాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో మాల సామాజికవర్గం నుండి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు ఎన్నికవడం శుభపరిణామం అని రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో ఎదురయ్యే సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటూ, ప్రజలందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని మీ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దే క్రమంలో ప్రభుత్వం మీకు పూర్తి అండగా ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ.. జిల్లాలో పెద్ద సంఖ్యలో మాలలు సర్పంచులుగా గెలవడం శుభపరిణామమని, పోరాట పటిమ ఉన్న వివేక్ వెంకటస్వామి మంత్రిగా ఉండటం ఈ వర్గానికి అదృష్టమని పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోమాల మహానాడు జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమ్మ సంఘం ఆధ్వర్యంలో కోలాహలంగా ముగ్గుల పోటీలు



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 11(డీడీ9 వార్త) :**
బోధన్పట్టణ శివారులోని కమ్మ సంఘం ప్రాంగణం ఆదివారం ముగ్గుల పోటీలతో కళకళలాడింది. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సంఘం ఆధ్వర్యంలో మహిళలకు రంగవల్లుల పోటీలను నిర్వహించారు. మన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు వేసిన ముగ్గులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పల్లెంపాటి శివన్నారాయణ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు మరియు మన ఆచారాలను కాపాడుకునేందుకు ఏటా ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీలకు మహిళల నుంచి అనూహ్య స్పందన లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. కేవలం ముగ్గుల పోటీలే కాకుండా యువతకు కబడ్డీ పోటీలను కూడా నిర్వహించి క్రీడా స్ఫూర్తిని నింపారు. కార్యక్రమం పాల్గొన్న వారందరికీ అన్నదాన వితరణ చేపట్టారు. ఈ వేడుకల్లో సంఘం కార్యవర్గ సభ్యులు, మహిళలు, చిన్నారులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.?

# షబ్బీర్ అలీ, మహేష్ గౌడ్‌ను కలిసిన కలెక్టర్



**నిజామాబాద్ జిల్లా జనవరి 11(డీడీ9 వార్త) :** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమం) మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ అంకిత్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జరిగిన ఈ భేటీలో జిల్లా అధికారులు వారికి మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల పురోగతిపై వారు చర్చించినట్లు సమాచారం. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు. అభివృద్ధి పనుల విషయంలో నిధుల వినియోగం, కాలపరిమితిపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల ఐక్యతతోనే సమస్యల పరిష్కారం



**నిజామాబాద్ జిల్లా జనవరి 11(డీడీ9 వార్త) :**
ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం వారి ఐక్యత కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని పద్మశాలి ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు చౌకే వరప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని పద్మశాలి భవనంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ఆయన జిల్లా కాలమానిని - 2026ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడంతో పాటు, వారి అనుభవాలను సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. సామాజిక బలోపేతానికి ఇలాంటి కార్యకలాపాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఆసమ్ నవీన్, కోశాధికారి బాస దేవిదాస్, నాయకులు భూమేశ్వర్, రుద్ర గణపతి, భోజదాస్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సేవలు మరువలేనివి

- బ్లడ్ బ్యాంక్?లో కోల్డ్ స్టోరేజ్ ప్రారంభం
- ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, రాకేష్ రెడ్డి ప్రశంస



**నిజామాబాద్ జిల్లా జనవరి 11(డీడీ9 వార్త) :**
జిల్లాలో తలసేమియా బాధితులతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులను ఆదుకోవడంలో రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు అనన్యసామాన్యమని ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, రాకేష్ రెడ్డి కొనియాడారు. ఆదివారం రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కోల్డ్ స్టోరేజ్ యూనిట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోల్డ్ స్టోరేజీ అందుబాటులోకి రావడం వల్ల బ్లడ్ బ్యాంక్ లో రక్త నిల్వ సామర్థ్యం మరింత మెరుగుపడుతుందన్నారు. తలసేమియా పీడిత చిన్నారులకు రక్తం నిరంతరం అవసరమని, అటువంటి వారికి అండగా నిలవడంలో సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో సామాజిక సేవల్లో యువతను మరింతగా భాగస్వాములను చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయడంలో రక్తదానం గొప్పదని, యువత ఈ దిశగా ప్రేరణ పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్ల రాపిడితో 15 ట్రాక్టర్ల వరిగడ్డి దగ్ధం



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 11(డీడీ9 వార్త) :**
రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట శ్రీ రామాలయం సమీపంలో ఉన్న గోశాలలో ఆదివారం అగ్నిప్రమాదం సంభవించింది. 11 కేవీ విద్యుత్ లైన్ల రాపిడి కారణంగా సుమారు 15 ట్రాక్టర్ల వరిగడ్డి పూర్తిగా దగ్ధమైంది. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ నష్టం వాటిల్లిందని గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గోవుల మేత కోసం రైతుల వద్ద నుంచి సేకరించిన సుమారు 15 ట్రాక్టర్ల వరిగడ్డిని ఇక్కడ నిల్వ చేశారు. అయితే, గోశాల పైనుంచి వెళ్తున్న 11 కేవీ విద్యుత్ లైన్లు ప్రమాదకరంగా ఉన్నాయని, వాటిని తొలగించాలని గతంలోనే పలుమార్లు స్థానిక ఏఈ సహా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు స్థానికులు తెలిపారు. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతోనే ఈరోజు మంటలు చెలరేగి గడ్డి అంతా బూడిదైందని వారు వాపోతున్నారు. మంటలు చెలరేగిన వెంటనే సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. శ్రమించి మంటలను అదుపు చేయడంతో పక్కనే ఉన్న ఇతర వస్తువులకు ప్రమాదం తప్పింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, తక్షణమే ఆ 11 కేవీ లైన్లను అక్కడి నుంచి తొలగించి పక్కకు జరపాలని ట్రాన్స్ కో అధికారులను గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎడపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా నాగుల రాజుగౌడ్



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 11(డీడీ9 వార్త) :** ఎడపల్లి మండల సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం అధ్యక్షునిగా జైతాపూర్‌కు చెందిన నాగుల రాజుగౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పరిగె సాయిలు, దొడ్డి శ్రీనివాస్, నీరడి జ్యోతిలు ఎంపిక కాగా, జనరల్ సెక్రటరీగా పురముల వినోద్ (ఏఆర్పీ) బాధ్యతలు చేపట్టనున్నారు. కార్యదర్శులుగా కొమ్మేటి సత్యం, మంగ్య నాయక్, కోశాధికారిగా చేపూరి వీణ, ప్రచార కార్యదర్శిగా నగునూరి అనురాధలను నియమించారు. సలహాదారుగా సుంచనకోట అనురాధ, కార్యవర్గ సభ్యులుగా నోముల జయశ్రీ, గోపరి స్రవంతి, సుండు కిషన్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. మండలంలోని గ్రామ పంచాయతీల సమస్యల పరిష్కారానికి, సర్పంచుల హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. తమ ఎన్నికకు సహకరించిన అందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

